జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం | 4 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 6

## ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్..

- ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే చెయ్యాలి అధికారులకు సూచన..
- 5 రోజులలో కుటుంబాల వివరాల సేకరణ పూర్తి చేయాలి
- పి.హెచ్.సి లలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలి..
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..



2లో...



# మహిమాన్వితం... మహాశక్తి ఆలయం

• ఘనంగా ఆరంభమైన శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు • తొలిరోజు బాలాత్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవార్లు • పోటెత్తిన భక్తజన సందోహం • ఆఖరిరోజు భవానీ దీక్ష చేపట్టేందుకు క్యూ కట్టిన వేలాది మంది భక్తులు • ఊహించని రితిలో పెద్ద సంఖ్యలో భవానీ దీక్ష చేపట్టిన మహిళలు,బాలికలు • ఉదయం నుండి రాత్రి పొద్దుపోయేదాకా అమ్మవారి సేవలోనే బండి సంజయ్ • దాండియా కార్యక్రమాలకు తరలివస్తున్న మహిళలు • వెలుగు జిలుగులతో అలరారుతున్న మహాశక్తి అమ్మవారి ఆలయం • నిత్యం వేలాది మంది దర్శించుకునేలా ఏర్పాట్లు

2 లో..

## త్రిపుర సుందరీ.. లోకపావని

- వైభవంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు
- అమ్మవారి దీక్ష మాలలో యువత
- వివిధ అలంకారాలతో దర్శనం ఇవ్వనున్న అమ్మవారు



**జమ్మికుంట, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి**

ఆశ్వయుజ శుక్ల పాడ్యమి గురువారం నుంచి అంటే.. అక్టోబర్ 3వ తేదీ నుంచి మొదలవుతుంది. దీంతో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి... ఈ వేడుకలు అక్టోబర్ 12వ తేదీతో ముగియనున్నాయి. పాడ్యమి నుంచి దశమి వరకు జరిగే ఈ నవరాత్రుల్లో వివిధ అలంకారాలతో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. అలాగే ఆయా రోజుల్లో పలు రకాల నైవేధ్యాలను అమ్మవారికి భక్తులు సమర్పించనున్నారు...

2లో...

# వరిధాన్యం సేకరణలో సన్నబియ్యానికి క్వింటాల్ కు అదనంగా 500 రూ. లు బోనస్





- వరిధాన్యం సేకరణలో సన్నబియ్యానికి క్వింటాల్ కు అదనంగా 500 రూ. లు బోనస్
- ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సీరియల్ నెంబర్ ను కేటాయించాలి
- గన్ని బ్యాగులు, టార్పలిన్లను అందుబాటులో ఉంచుకోవాలి
- కొనుగోలు సమస్యలు తెలిపేందుకు 24 x 7 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి
- దసరాలోగా టీచర్ల పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు
- వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం రేవంత్ రెడ్డి

**జగిత్యాల అర్బన్, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గురువారం రోజున ఖరీఫ్ 2024-25 వరిధాన్యం కొనుగోలుకి సంబంధించి, డీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్, నియామకం ఆర్డర్ల గురించి హైదరాబాద్ లోని సచివాలయం నుండి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, సి. ఎస్. శాంతి కుమారి, డిజిపి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ వరిధాన్యం సేకరణలో సన్నబియ్యానికి అదనంగా క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు సంబంధించి జిల్లాలో పటిష్టకార్యాచరణ తీసుకోవాలని అన్నారు. 7 వేల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు , కాంటాలు ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు, కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడి క్లీనింగ్ మెషిన్స్

మిగతా 2లో...

## ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్..

*ముత్తారం, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి*

గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించారు.ఫ్యామిలీ డిజిటల్ సర్వే పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామాన్ని కలెక్టర్ సందర్శించి జరుగుతున్న సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేసేందుకు చేపట్టిన సర్వేలో గ్రామంలోని ప్రతి కుటుంబం వివరాలు పకడ్బందీగా సేకరించాలని, 5 రోజుల వ్యవధిలో కుటుంబ వివరాల సేకరణ పూర్తి చేయాలని, అక్టోబర్ 9న సేకరించిన వివరాల స్క్రూటినీ చేసి , అక్టోబర్ 10న ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు సంబంధించి సమాచారంతో కూడిన నివేదిక సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం ముత్తారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు, పెండింగ్ భూ సమస్యల వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను తాసిల్దార్ కు సూచించారు. అనంతరం ముత్తారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి వివరాలు అడిగి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ అమరేందర్కు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుమన్, ఎంపీడీవో సురేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం సేకరణలో సన్న బియ్యానికి క్వింటాల్ కు అదనంగా 500 రూ. లు బోనస్

(మొదటి పేజీ తరువాయి...)

అందుబాటులో ఉంచాలని, టోకెన్ పద్ధతి పాటించాలని, రైతులకు సరిపడు టార్పాలిన్ కవర్స్ అందుబాటులో ఉంచాలని, ఏరోజుకు ఆరోజు ధాన్యం నాణ్యత పరీక్షించి రికార్డులో నమోదు చేయాలనీ తెలిపారు. సన్నరకం మరియు దొడ్డురకం వడ్లను గుర్తించుటకు గాను గ్రెయిన్ కాలిపర్స్ (సన్న వరి గుర్తింపు కోసం డయల్ మైక్రో మీటర్) ప్రతి కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉంచుకోవాలని అధికారులని ఆదేశించినారు. సన్నరకం మరియు దొడ్డు రకం వడ్లను గుర్తించే విషయంలో ఏ. ఈ. ఓ. లు జాగ్రతగా వ్యవహరించాలని ఆదేశించినారు. అవసరమైన చోట కొత్తగా ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎలాంటి అవకతవకలు జరుగకుండా ఉంటాలంటే ఐకేపీ సెంటర్లకు సీరియల్ నెంబర్లను ఇవ్వాలని, అదే నెంబర్లను బియ్యం బస్తాల మీద వేయాలని, వీటి కోసం రెవెన్యూ సెక్రెటరీలను నియమించాలని ఆదేశించారు. గన్నిబ్యాగులు, టార్పలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని, వర్షాకాలం అయినందున వర్షం పడే అవకాశం ఉన్నందున ఐకేపీ సెంటర్లలో ధాన్యం తడవకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వాతావరణ శాఖ నుంచి వచ్చే సూచనల ప్రకారం ఐకేపీ సెంటర్లలో రైతులకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఐకేపీ సెంటర్లలో త్రాగునీటి సౌకర్యం, వరిధాన్యం సేకరణలో జాప్యం జరిగితే రైతులు ఉండేందుకు వీలుగా కనీస వసతి కల్పించాలని, అలాగే కొనుగోలు చేసిన ధ్యానం వెంటనే తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో సన్నబియ్యం, దొడ్డు బియ్యం సేకరించే ప్రక్రియలో వేరువేరుగా నిల్వ ఉంచేలా జాగ్రత్తలు తీసుకోవాలని, లేనిచో అవకతవకలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇందుకు సంబంధించి కలెక్టర్లు బాధ్యత వహించాలని 24 x 7 కాల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని, ఎక్కడ ఏ రైతుకు సమస్య వచ్చిన వెంటనే పరిష్కారం చేసే విధంగా కాల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. పక్కరాష్ట్రం నుండి ధాన్యం తెచ్చి ఇక్కడ అమ్మే అవకాశం ఉన్నందున పోలీస్ అధికారులు బార్డర్ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి చెక్ చేస్తుండాలని ఆదేశించారు. 11,062 టీచర్ల భర్త కోసం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి విజయవంతంగా పరీక్షలు నిర్వహించి 1:3 క్రింద 25,239 మందిని ఎంపిక చేసి ఫలితాలు ప్రకటించామని, ఇప్పటి వరకు 9090 మాది అభ్యర్థులు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ జరిగిందని అన్నారు. 2 రోజుల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, అక్టోబర్ 9 సాయంత్రం 4 గంటలకు ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేయాలని అన్నారు. దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి కావాలని, జిల్లా కలెక్టర్లు దినిని ప్రాధాన్యత అంశంగా పూర్తి చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యానికి ప్రపంచంలో డిమాండ్ తగ్గిపోతుందని, కేంద్ర ప్రభుత్వం కూడా కొనుగోలు తగ్గించిందని అన్నారు. ప్రజలకు అందించే రేషన్ బియ్యం అక్రమ రవాణా, దుర్వినియోగాలను అరికట్టేందుకు జనవరి నుంచి సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో తెలంగాణ వ్యాప్తంగా 60 శాతం మేర సన్న రకం ధాన్యం సాగు చేశారని, ప్రభుత్వం 91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా తో చర్యలు తీసుకుంటుందని, దాదాపు 47 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వడ్ల కొనుగోలు చేయబోతున్నామని అన్నారు. మిల్లర్ల వద్ద ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం భద్రపరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. రాంబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిమాన్వితం... మహాశక్తి ఆలయం

*కరీంనగర్ బ్యూరో, ప్రజాజ్యోతి*

మహాశక్తి అమ్మవారి ఆలయంలో నేటి నుండి శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో గురువారం వేలాది మంది భక్తులు 9 రోజులపాటు 'భవానీ దీక్ష' చేపట్టేందుకు మహాశక్తి అమ్మవారి ఆలయానికి తరలివచ్చారు. భవానీ మాలాధారులై అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ఊహించని రీతిలో మహిళలు, బాలికలు కూడా పెద్ద సంఖ్యలో భవానీ దీక్ష తీసుకోవడం విశేషం. ఖర్చుతో పనిలేకుండా, దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవార్ల ఆలయంలోనే భవానీ దీక్ష తీసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. భవానీ దీక్ష చేపట్టే భక్తులందరికీ దేవాలయంలో చేపట్టే అన్ని రకాల పూజలు, సేవలు ఉచితంగా అందుబాటులో ఉంచారు. భగవంతుడికి భక్తులందరూ సమానమేనని చాటి చెప్పేందుకు ఎలాంటి రుసుం లేకుండా, హుండీ లేకుండా ఉచితంగా అమ్మవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకున్నారు. నవరాత్రి ఉత్సవాలు పూర్తయ్యే వరకు భవానీ దీక్ష చేపడుతున్న వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. దేవాలయ ఆవరణలో అన్నదానం ఏర్పాటు చేశారు. దేవీ నవరాత్రి ఉత్సవాల తొలిరోజైన గురువారం నాడు కనీవినీ ఎరగని రీతిలో అమ్మవారి ఆలయానికి జనం పోటెత్తారు. ఒకవైపు జన సందోహం... మరోవైపు భవానీ దీక్షాపరులతో కరీంనగర్ మహాశక్తి ఆలయం పోటెత్తింది. తొలిరోజు బాలా త్రిపుర సుందరి అవతారంలో ముగ్గురు అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. మహిమాన్వితమైన మహాశక్తి ఆలయాన్ని దర్శించుకుని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు రాష్ట్రం నలువైపుల నుండి తరలివస్తున్నారు. భక్తులతో మహాశక్తి ఆలయం జన సందోహంగా మారింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సైతం ఉదయం నుండి రాత్రి పొద్దుపోయేదాకా అమ్మవారి ఆలయంలోనే గడుపుతున్నారు. వేలాదిగా తరలివస్తున్న భక్తులను కలుస్తూ వారి విజ్ఞాపనలను స్వీకరిస్తున్నారు. భవానీ భక్తులతో కలిసి బాలా త్రిపుర సుందరి అవతార రూపంలో దర్శనమిస్తున్న అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్యభారతీ స్వాముల ఆశీస్సులతో నేటి నుండి ప్రారంభమైన శ్రీ దేవీ నవరాత్రోత్సవాలు విజయ దశమి వరకు అంగరంగ వైభవంగా కొనసాగనున్నాయి. భక్తులకు కనువిందు చేసేలా దేవాలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పూల అలంకరణలతో, విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. ఆలయానికి వచ్చే రహదారులను ఆకర్షణీయమైన విద్యుద్దీపాల వెలుగులతో విరజిమ్మేళ శోభాయమానంగా తీర్చిదిద్దారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవార్లను రోజుకో అవతారంలో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు. ఈరోజు శ్రీ బాలాత్రిపుర సుందరి దేవి (శైలపుత్రి)గా దర్శనమిచ్చిన అమ్మవార్లు రేపు శ్రీ గాయత్రీ దేవి (బ్రహ్మచారిని)గా భక్తులకు దర్శనమివ్వనున్నారు. అట్లాగే ఈనె 5న శ్రీ అన్నపూర్ణ (చంద్ర ఘంట) దేవిగా, 6న శ్రీ లలితా దేవి దేవి (కూష్మాండ )గా, 7న మహా చండీ దేవి (స్కంద మాత)గా, 8న శ్రీ మహాలక్ష్మి దేవి (కాత్యాయని)గా, 9న శ్రీ సరస్వతి దేవి (కాళరాత్రి)గా, 10న దుర్గాష్టమి శ్రీ దుర్గాదేవి (మహాగౌరీ)గా, 11న శ్రీ మహిషాసురమర్ధిని దేవి (సిద్ధి రాత్రి)గా, విజయ దశమి పర్వదినమైన 12వ తేదీన శ్రీ రాజరాజేశ్వరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిస్తారు. మహాశక్తి అమ్మవార్ల ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు ప్రతిరోజు సాయంత్రం నుండి రాత్రి పొద్దుపోయే వరకు భక్తులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ప్రతిరోజు రాత్రి 9 గం.ల నుండి జరిగే దాండియా కార్యక్రమాలు హైలైట్ గా నిలవనున్నాయి. మహిళలు, చిన్నారులు వేల సంఖ్యలో వచ్చి రాత్రిపొద్దుపోయే వరకు దాండియా ఆడుతూ ఆలయానికి వచ్చే భక్తులందరినీ అలరించనున్నారు.

# త్రిపుర సుందరీ.. లోకపావని

**వైభవంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు**

**అమ్మవారి దీక్ష మాలలో యువత**

**వివిధ అలంకారాలతో దర్శనం ఇవ్వనున్న అమ్మవారు**

*జమ్మికుంట, అక్టోబర్ 3, ప్రజా జ్యోతి*

ఆశ్వయుజ శుక్ల పాడ్యమి గురువారం నుంచి అంటే.. అక్టోబర్ 3వ తేదీ నుంచి మొదలవుతుంది. దీంతో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి... ఈ వేడుకలు అక్టోబర్ 12వ తేదీతో ముగియనున్నాయి. పాడ్యమి నుంచి దశమి వరకు జరిగే ఈ నవరాత్రుల్లో వివిధ అలంకారాలతో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. అలాగే ఆయా రోజుల్లో పలు రకాల నైవేధ్యాలను అమ్మవారికి భక్తులు సమర్పించనున్నారు...



### అమ్మవారి అలంకారాలు.. నైవేద్యం:

**తొలి రోజు: శ్రీబాలా త్రిపుర సుందరీదేవిగా దర్శనమిస్తారు.**

మంత్రం: ఓం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవియే నమ:నైవేద్యం: తీపి బుందీ, శనగలుచీర: ఆరెంజ్ కలర్ చీరతో అమ్మవారిని అలంకరిస్తారు.శ్రీబాలా త్రిపుర సుందరీదేవిని పూజిస్తే.. పూర్ణఫలం అందిస్తుందని భక్తుల విశ్వాసం

**రెండోవ రోజు: శ్రీ గాయత్రి దేవిగా దర్శనమిస్తారు.**

మంత్రం: ఓం శ్రీ గాయత్రి దేవియే నమ:నైవేద్యం: రవ్వ కేసరి, పులిహోరచీర: బ్లూ కలర్ చీరతో అమ్మవారిని అలంకరిస్తారు.గాయత్రి అలంకారంలో అమ్మవారిని కొలిస్తే.. సకల మంత్ర సిద్ధి, తేజస్సు, జ్ఞానం లభిస్తాయని ప్రజల నమ్మకం

**మూడో రోజు: శ్రీ అన్నపూర్ణ దేవిగా దర్శనమిస్తారు.**

మంత్రం: ఓం శ్రీ అన్నపూర్ణ దేవియే నమ:నైవేద్యం: పోంగలిచీర: పసుపు రంగు చీరతో అమ్మవారిని అలంకరిస్తారు. అన్నపూర్ణ దేవిని ఆరాదిస్తే.. మంచి ధాన్యం ప్రాప్తిస్తుందని ప్రజలు ప్రగాఢంగా విశ్వసిస్తారు.

**నాలుగో రోజు: శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిస్తారు.**

మంత్రం: ఓం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవియే నమ: నైవేద్యం: పులిహోర, పెసర బూరెలుచీర: గ్రీన్ రంగు చీరతో అమ్మవారిని అలంకరిస్తారు.శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చే సమయంలో పరమేశ్వరుడు త్రిపురేశ్వరుడుగాను.. అమ్మవారు త్రిపుర సుందరీదేవిగా భక్తులతో పూజలందుకుంటారు.

**ఐదో రోజు: శ్రీ మహా చండీ దేవిగా దర్శనమిస్తారు.**

మంత్రం: ఓం శ్రీ మహా చండీ దేవియే నమ:నైవేద్యం: లడ్డూ ప్రసాదంచీర: రెడ్ రంగు చీరతో అమ్మవారిని అలంకరిస్తారు.అమ్మవారి శక్తివంతమైన రూపాల్లో ఈ రూపం ఒకటి. చెడును నాశనం చేయడానికి అమ్మవారు ఈ రూపంలో వస్తారని ప్రజలు విశ్వసిస్తారు.

**ఆరో రోజు: శ్రీ మహాలక్ష్మీ దేవిగా దర్శనమిస్తారు.**

మంత్రం: ఓం శ్రీ మహాలక్ష్మీ దేవియే నమ:నైవేద్యం: క్షీరాన్నం, చక్కెర ప్రసాదంచీర: పింక్ రంగు చీరతో అమ్మవారిని అలంకరిస్తారు.ఈ మహాలక్ష్మి అవతారంలో మంగళప్రదమైన దేవతగా అమ్మవారిని భక్తులు కొలుస్తారు.

**ఏడో రోజు: శ్రీ సరస్వతీ దేవిగా దర్శనమిస్తారు.**

మంత్రం: ఓం శ్రీ సరస్వతీ దేవియే నమ:నైవేద్యం: అటుకులు,బెల్లం,శనగపప్పు,కోబ్బరి ప్రసాదంచీర: వైట్ రంగు చీరతో అమ్మవారిని అలంకరిస్తారు. అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం రోజున వాగ్దేవతామూర్తి అయిన సరస్వతి దేవి అవతారంలో అలంకరిస్తారు. సరస్వతిదేవిని సేవించడం వల్ల విద్యార్థులు అన్ని విద్యల్లో విజయం పొందుతారని భక్తులు విశ్వసిస్తారు.

**ఎనిమిదో రోజు: శ్రీదుర్గా దేవిగా దర్శనమిస్తారు.**

మంత్రం: ఓం శ్రీ దుర్గాదేవియే నమ:నైవేద్యం: అల్లం గారెలు, నిమ్మకాయ ప్రసాదంచీర: ఎరుపు రంగు చీరతో అమ్మవారిని అలంకరిస్తారు.ఈ అలంకారంలోని అమ్మవారిని శక్తి స్వరూపిణిగా భక్తులు కొలుస్తారు.కుంకుమార్చనలతో భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు.

**తొమ్మిదో రోజు: శ్రీ మహిషాసురమర్ధిని దేవిగా దర్శనమిస్తారు.**

మంత్రం: ఓం శ్రీ మహిషాసురమర్ధిని దేవియే నమ:నైవేద్యం: చింతపండు పులిహోర, చక్ర పొంగలి ప్రసాదంచీర:ఎరుపు రంగు చీరతో అమ్మవారిని అలంకరిస్తారు.ఈ రూపంలో అమ్మవారు సమస్త జీవరాశుల కష్టాలను తొలగిస్తుందని భక్తులు భావిస్తారు.

**పదో రోజు: శ్రీ రాజరాజేశ్వరి దేవిగా దర్శనమిస్తారు.**

మంత్రం: ఓం శ్రీ రాజరాజేశ్వరి దేవియే నమ:నైవేద్యం:పులిహోర,గారెలు ప్రసాదంచీర:పచ్చ రంగు చీరతో అమ్మవారిని అలంకరిస్తారు. దసరా ఉత్సవాల చివరి రోజు అందరికీ అనందింప చేసే అపరాజితా దేవిగా, చల్లని తల్లిగా దుర్గమ్మ రాజరాజేశ్వరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తుంది. అమ్మను ఈ అలంకారంలో సేవించడం వల్ల సకల శుభాలు, విజయాలు లభిస్తాయని భక్తుల భావిస్తారు...



# పిచ్చికుక్క దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలు

### ఆరు బయట ఆడుకుంటుండగా దాడి

### కుక్కల నిర్మూలనకు అధికారులు చర్యలు చేపట్టాలి

*జమ్మికుంట, అక్టోబర్ 3, ప్రజా జ్యోతి*

పిచ్చి కుక్క స్వైర విహారం చేయడంతో ఓ మూడేళ్ల చిన్నారి పరిస్థితి విషమంగా మారగా, మరో ముగ్గురికి స్వల్ప గాయాలైన సంఘటన జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కోరపల్లి గ్రామానికి చెందిన మద్దెర్ల అక్షర 3 సంవత్సరాల చిన్నారి బుధవారం రాత్రి ఆరు బయట ఆడుకుంటుండగా పిచ్చికుక్క విచక్షణ రహితంగా దాడి చేసింది. దీంతో చిన్నారి అక్షర పెదవికి తీవ్రంగా గాయం అయింది. చిన్నారి తో పాటు స్వరూప, వెంకట స్వామి, మరికొంతమంది చిన్నారులపై పిచ్చికుక్క దాడి చేయడంతో స్వల్ప గాయాలు అయ్యాయి. మరి కొందరు పిచ్చికుక్క దాడి నుంచి తప్పించుకున్నారు. కాగా చిన్నారి అక్షర పరిస్థితి విషమించడంతో ప్రస్తుతం హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. గతంలో కూడా ఇలాగే పిచ్చి





కుక్కలు స్వేర విహారం చేయడంతో గాయాలయ్యాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో కుక్కల బెడద లేకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు....

## కార్మిక సంఘాలు క్షమాపణ చెప్పాలి : ఏఐటీయుసి అధ్యక్షులు సీతారామయ్య

*గోదావరిఖని, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి*



సింగరేణి లాభాల వాటా ప్రకటన విషయం లో కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్న టిబిజికేఎస్ తో పాటు మరి కొన్ని సంఘాలు కార్మికులకు క్షమాపణ చెప్పాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు.గురువారం ఆర్జీ వన్ జిడికే వన్ ఇంక్లయిన్ లో జరిగిన గేట్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.సింగరేణిలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో వాటా 33శాతం పంపిణి విషయంలో ఏఐటియుసి అన్ని బావుల పై కార్మికులకు వాల్ పోస్టర్ల ద్వారా, గేట్ మీటింగ్ లలో చార్ట్ ద్వారా వివరించామని,ఈ విషయంలో ఏవైనా తప్పులుంటే దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు.సింగరేణిలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి ఎప్పుడు వాస్తవాలనే వెల్లడిస్తుందని,కార్మికుల ఆదరణ ఉంది కనుకనే ఏడుసార్లు జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో,నాలుగు సార్లు ఏఐటియుసి గెలిచిందని గుర్తు చేశారు.సింగరేణి లో రానున్న రోజుల్లో తప్పనిసరిగా స్ట్రక్చర్,జెసిసి సమావేశాలు క్రమ పద్ధతిలో జరిగే విధంగా కృషిచేఇస్తామని,ఎన్నికల ప్రణాళికను అమలు చేసే విధంగా సమస్యలపై పోరాడుతామని సీతారామయ్య భీమా వ్యక్తం చేశారు. కార్మికుల కు అలవెన్సుల (పెర్క్స్) పై ఇన్కమ్ టాక్స్ యాజమాన్యం చెల్లించే విధంగా, మారుపేరుల మార్పు, డిపెండెంట్ ల విజిలెన్స్ కేసులు,సొంత ఇంటి పథకం తదితర అనేక సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 10 ఏళ్లుగా పత్తాలేని ఐఎన్టీయూసీ ఇప్పుడు అన్ని తామే చేస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.ఎన్నికైన ప్రజా ప్రతినిధులు సింగరేణి లో ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలను ఆటంక పరచడం, కంపెనీలో రాజకీయ జోక్యం చేసుకోవడం సరైనది కాదని ఆయన విమర్శించారు.ఎమ్మెల్యేలు,ఎం.పి లు సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని మానుకోవాలని హితవు పలికారు.గత ప్రభుత్వం ఎలా పతన మైందో గుణపాఠం నేర్చుకోక పోతే ఎలా? అని ఆయన ప్రశ్నించారు చట్టబద్ధంగా కార్మికుల ఆదరణతో ఎన్నికైన ఏఐటియుసి గుర్తింపు సంఘంగా కంపెనీ రక్షణ కోసం,కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని,అవసరమైతే చట్ట బద్ధంగా సమ్మెలు చేసి హక్కులు సాధిస్తామని, కేంద్రం లో, రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పోరాటాలు ఏఐటియుసి చేస్తుందని పేర్కొన్నారు.ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్,కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,నాయకులు రంగు శ్రీనివాస్,ఎస్.వెంకట్ రెడ్డి,మానాల శ్రీనివాస్,ఎం.ఎ.గౌస్,నేరెళ్ళ తిరుపతి , గంగారపు చెంద్రయ్య, ఆర్ రాజేశ్వరరావు, ఎర్రగొల్ల చేరాలు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

### ముత్తారం మండలానికి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు..

### మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు..

*ముత్తారం, అక్టోబర్ 3, ప్రజా జ్యోతి*



మండలంలోని దర్యాపూర్ గ్రామాన్ని హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డు ఇంటింటికి ఫైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన సందర్భంగా గురువారం రోజు ధర్యాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్తారం మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఫోటో కి పాలాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించరు..ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ మండల అధ్యక్షులు గోవిందుల పద్మ పీఎస్సీ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపధ్యక్షులు మద్దెల రాజయ్య, సోషల్ మీడియా మండల ఇన్చార్జ్ కోల విజయ గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోల్లెని బుచ్చం రావు, దర్యాపూర్ గ్రామ ప్రజలు పాల్గొని మా గ్రామాన్ని హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డు, ఫైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినందుకు శ్రీధర్ బాబుకు ధన్యవాదాల తెలిపారు. ఈ పాలాభిషేకం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## న్యాయవాది పై దాడిని ఖండిస్తూ హుజురాబాద్ బార్ అసోసియేషన్ నిరసన



*హుజురాబాద్, అక్టోబర్ 3, ప్రజా జ్యోతి*

హైదరాబాద్ లోని సిటీ సివిల్ కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న కలీం పై సెప్టెంబర్ 28న మాదన్నపేట పోలీసుల దాడిని ఖండిస్తూ హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కోర్టు ఆవరణలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సెక్రెటరీ మట్టేల తిరుపతి మాట్లాడుతూ, న్యాయ వ్యవస్థను, న్యాయవాదులను కించపరుస్తూ పోలీసులు మాట్లాడిన తీరును ఆయన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కలీం పై పరుష పదజాలంతో మాట్లాడి దాడి చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.న్యాయవాదుల మీద జరుగుతున్న దాడులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే న్యాయవాదుల రక్షణ కోసం చట్టం కూడా వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పులుగు లింగారెడ్డి, భూమిరెడ్డి, వై అరుణ్ కుమార్, జీ.నరసింహస్వామి, శ్రీనివాస్, ఏ లింగమూర్తి, సిహెచ్ భాను కిరణ్, ఏం రాజేందర్, మురళి, మౌనిక, సౌమిత్ర, హరిహరన్, కళ్యాణ్, కుమార్, ఆస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంపల్లి మానేరు వాగులో గుర్తుతెలువని వృద్ధురాలి మృతదేహం

*ముత్తారం, అక్టోబర్ 3, ప్రజా జ్యోతి*



మండలంలోని ఖమ్మం పల్లి మానేరు వాగు వద్ద గుర్తుతెలియని ఆడ మహిళ మృతదేహం మానేరు నీటిలో కొట్టుకు వచ్చినదని ఆ గ్రామ పంచాయితీ సెక్రటరీ ముత్తారం పోలీస్ స్టేషన్ కి సమాచారం తెలిపినట్లు ఎస్సై నరేష్ పోలీస్ సిబ్బందితో సంఘటన జరిగిన ప్రదేశానికి వెళ్లి మహిళా మృతదేహాన్ని పరీక్షించగా మహిళా మృతదేహం 50 నుంచి 65 సంవత్సరాల వయసు వరకు ఉండి పూర్తిగా కుళ్ళిన స్థితిలో ఉండి ఒంటిపై ఎర్ర చీర ఎర్ర జాకెట్టు ధరించి మరియు శవము గుర్తు పట్టకుండా ఉన్నట్లు వారు తెలిపారు. ఖమ్మం పల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఫిర్యాదు మేరకు ఎస్సై నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహం ఫోటోలను పోలీస్ స్టేషన్లో పొందుపరచి ఎవరైనా మృతదేహాన్ని గుర్తుపట్టినట్లయితే ముత్తారం పోలీసు వారికి సమాచారం ఇవ్వగలని తెలిపారు.

## రావి చెట్టుతో పాఠశాలకు బీటలు

*రామగిరి, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి*





15 సంవత్సరాల క్రితం నాటిన మొక్క మహావృక్షమై పాఠశాల బీటలకు కారణమావుతొంది. మండలంలోనీ కల్వచర్ల గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రగాణంలో రావి చెట్టు మొక్కను నాటిగా, నేడు అది పెద్దగా మారి పాఠశాల భవన గోడలను శిథిలం చేస్తోంది. అంతే కాకుండా కోతులకు అవసంగా మారడం తో విద్యార్థులు భయ బ్రాంతులకు గురవుతున్నారు. రావి చెట్టు వేర్లు పాఠశాల గోడల్లోకి చొచ్చుకపోయి శిథిలం చేస్తూన్నా నేపథ్యంలో పొంచి ఉన్న పెను ప్రమాధాన్ని నివారించే దిశగా అధికారులు చొరవ తీసుకోవాలని యువ నాయకుడు బూరుగు రాజగోపాల్ గౌడ్ విజ్ఞప్తి చేస్తున్నాడు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



*రామగిరి, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి*

రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మండలంలోని బేగంపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని కలెక్టర్ శ్రీహర్ష తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఔట్ పేషెంట్ విభాగం ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, మందుల పంపిణీ విభాగాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో ఎన్.సి.డి సర్వే అమలు అవుతున్నతీరు, ఆసుపత్రిలో జరుగుతున్నప్రసవాల వివరాలనుడాక్టర్ ప్రవీణ్‌నీకలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అవసరమైన మేర మందుల స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. రోగులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## ఇంటింటికి డిజిటల్ కార్డు సర్వే

### దుబ్బపల్లి లో లాంఛనంగా ప్రారంభించిన పైలెట్ ప్రాజెక్టు సర్వే



*సుల్తానాబాద్, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి*

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే గురువారం మండలంలోని దుబ్బపల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని సర్వే ఎంపీడీవో దివ్యదర్శనరావు ఆధ్వర్యంలో లాంఛనంగా ప్రారంభించారు. శాసనసభ పరిధిలో పెద్దపల్లి నియోజకవర్గం లోని ఒక గ్రామం లేదా ఒక వార్డులో పైలట్ సర్వే ప్రారంభించాలన్న ఆదేశాల మేరకు దుబ్బపేట గ్రామంలో ఇంటింటికి తిరిగి ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ సర్వే చేశారు. ఈ కార్యక్రమాన్ని పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ సర్వేను ఇంటింటికి తిరిగి నమోదు చేయాలని ఏ ఒక్క ఇంటిని వదిలివేయద్దని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతి ఇంటి వివరాలతో పాటు వారి స్థితిగతులకు సంబంధించిన వివరాలు నమోదు చేయాలని ఫ్యామిలీ డిజిటల్ సర్వేను పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్నారని సంబంధిత అధికారులు కచ్చితంగా ఇంటింటి సమాచారాన్ని నమోదు చేయాలని పిలుపునిచ్చారు. వారి వెంట ఎంపీడీవో దివ్య దర్శనం రావు తో పాటు పంచాయతీ కార్యదర్శి సర్వే అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చెట్ల పోదలు తొలగింపు



*రామగిరి, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి*

బతుకమ్మ నిమజ్జనం కొరకు గురువారం మండలంలోని రత్నాపూర్ గ్రామంలో చెట్లపొదలను తొలగించి, దారిని చదును చేశారు. గ్రామంలో ప్రవహిస్తున్న వాగు దారి ముళ్ల పోదలతో కమ్ముకుపోయి ఉన్న పరిస్థితిని మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోశం మండల ప్రత్యేకాదికారి, డిపిఓ విరాబుచ్చాయ్య దృష్టికి తీసుకెళ్ళి, జేసిబి సహాయంతో దారిని చదును చేశారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రణవ్

**ఆ కాలనీకి ఆపద్బాంధవుడు**

**గాంధీనగర్ లోని బేడ బుడగ జంగాల కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి**

**కాలనిలోకి వరద నీళ్లు రాకుండా మొరంపోయడం పట్ల కాలనీ వాసులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు**

**మాట ఇవ్వడమే కాదు దాన్ని నిలబెట్టుకున్నప్పుడే నిజమైన లీడర్ అవుతాడని నానుడి**

**దానికి తగ్గట్టుగా పని చేసి పెట్టిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్.**

*హుజూరాబాద్, అక్టోబర్ 3, ప్రజా జ్యోతి*



గతంలో వర్షాలు కురిసినప్పుడు వరద ప్రవాహం అంతాహుజురాబాద్ పట్టణంలోని గాంధీనగర్ లోని బేడ బుడగ జంగాల కాలనీ లోని గృహాలకు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని. ఇట్టి విషయం తెలుసుకున్న ప్రణవ్ అక్కడ నివసించే ప్రజలు మా కాలనీ యొక్క అవస్థలు చూడమని ప్రణవ్ కు తెలుపగా స్పందించిన ప్రణవ్ ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ,



మీ కాలనీకి తగిన సాయం చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం బుధవారం రోజున ఆ కాలనీలో మొరం పోయించి చదును చేపించామన్నా రు. భారీ వర్షాలు కురిసిన ప్రతీ సమయంలో కాలనీ అస్తవ్యస్తంఅవుతుందని, ఇన్నాళ్లుగా తమ కాలనీనీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడనీ, సమస్య చెప్పిన కొద్దిరోజుల్లోనే పరిష్కారం చేశామన్నారు. ప్రణవ్ కు కాలనీ వాసులు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. రాజకీయాలకతీతంగా సమస్యల పరిష్కార విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని ఇలాగే కొనసాగి మా సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. కొన్నేళ్లుగా పరిష్కారం కానీ సమస్యలను కూడా మానవతా దృక్పధంతో ప్రణవ్ చేస్తున్నాడని పలువురు కాలనీ వాసులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# సింగరేణి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

### శంఖు స్థాపనలు చేసిన రామగుండం ఎమ్మెల్యే

*గోదావరిఖని, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి*



సింగరేణి ప్రభావిత గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సింగరేణి యాజమాన్యం శ్రీకారం చుట్టింది. సింగరేణి ఆర్ జీవన్ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ ఆర్జీవన్ జిఎండి .లలిత్ కుమార్ తో కలిసి భూమి పూజ, శంకుస్థాపన చేశారు. సమీప గ్రామాల పరిసర ప్రాంతాల్లో రేమిడేషన్ ప్లాన్ అండ్ న్యాచురల్ కమ్యూనిటి రోసోర్స్ అగ్ మేనేషణ్ ప్లాన్ మేడిపల్లిలో కమ్యూనిటి హాల్ సిసి రోడ్డ్, మల్కపూర్ లో సిసి రోడ్డ్ , రామగుండం పాముల పేట లో సిసి రోడ్డు, లింగాపూర్ విలేజ్ లో సిసి రోడ్ పనులకు భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా రామగుండం ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి ప్రభావిత ప్రాంతాల పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం సింగరేణి ఆర్ జి1 అద్వర్యంలో సుమారు రూ.4 కోట్ల తో మేడిపల్లి గ్రామంలో కమ్యూనిటి హాల్ భవన నిర్మాణం కోసం భూమీ పూజా కార్యక్రమం సిసి రోడ్డ్ పనులు, మల్క పూర్ గ్రామం లో సిసి రోడ్డ్ పనులు, రామగుండం, పాముల పేట, లింగాపూర్ విలేజ్ సిసి రోడ్ పనులను భూమి పూజా చేసినట్లు చెప్పారు. సింగరేణి ద్వారా సమీప గ్రామాలలో రోడ్లు, లైట్స్, బోర్స్, ఆర్.ఓ ప్లాంట్స్ తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపదుతున్నట్లు వెల్లడించారు. త్వరలో సింగరేణి ద్వారా 500ఎండబ్ల్యూ సామర్థ్యం గల హైడ్రో పవర్ ప్లాంట్ అండ్ సోలార్ ప్లాంట్ ను మేడిపల్లి ఓపెన్ కాస్ట్ లో ఏర్పాటు చేయబోతున్నామని, తద్వారా మేడిపల్లి గ్రామానికి పూర్వ వైభవం రాబోతుందన్నారు. సింగరేణి ద్వారా రోడ్ల విస్తరణ కమర్షియల్ కాంప్లేక్స్ కుడా ఏర్పాటు చేయ బోతున్నామ న్నారు. అ భివ ృద్ధి కార్యక్రమాన్నిత్వరితగతిన అభినందనీయమన్నారు. అనంతరం ఆర్.జి 1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ గోదావరిఖని సమీప గ్రామాల భూములు కోల్పోయిన ప్రభావిత పరిసర గ్రామాల అభివృద్ధి ద్యేయంగా ప్రత్యేక నిధులతో ఖర్చుకు వెనుకాడకుండా పలు సంక్షేమ కార్యక్రమాలు, సింగరేణి ద్వారా సమీప గ్రామాలలో రోడ్లు, లైట్స్, బోర్స్, ఆర్.ఓ ప్లాంట్స్ తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపదుతున్నట్లు చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాది అవకాశం కల్పించుట కోసం తిలక్ నగర్ డౌన్ లో సింగరేణి సంస్థ ద్వారా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేశామని, దీని ద్వారా ఎంతో మందికి నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ద్వారా స్వయం ఉపాధి కలుగుతుందన్నారు. ఉత్పత్తే కాకుండా సమీప గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని జిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.జి 1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, ఎస్.ఓ.టుజిఎం రాంమోహన్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, కృష్ణవేణి, ముదాం శ్రీనివాస్, ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఎస్.సి సివిల్ వర ప్రసాద్, సర్వే అధికారి ప్రభాకర్, ఫారెస్ట్ అధికారి కర్ణ, సీనియర్ పిఒ హనుమంత రావు పాల్గోన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుపై జిల్లా ఉన్నతాధికారుల పరిశీలన

*రామగిరి, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి*



ప్రజావాణిలో అందిన ఫిర్యాదు పై గురువారం డి.ఎల్.పివో సతీష్ స్థానిక అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలంలోని బేగంపేట గ్రామంలో గురువారం కమ్మరివాడలో పర్యటించిన అధికారులు మురుగునీటి కాల్వపై నెలకొన్న వివాదం గురించి అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపైన కఠిన చర్యలుంటాయని కాలువ నుండి మురుగునీరు బయటకు వెళ్లకుండా ఆటంకపరిచేవారికీ గ్రామపంచాయతీ నుండి నోటీసులు పంపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డి.ఎల్.పివో సతీష్ హెచ్చరించారు. ఐదు రోజుల్లో డ్రైనేజీ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలోని బొంతలవాడతో పాటు ఇతర వార్డులను సందర్శించారు సమస్యలను పరిష్కారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ రాంచందర్ రావు, ఎంపివో ఉమేష్, కార్యదర్శి రత్నాకర్ లు పాల్గొన్నారు.

# కాపర్ వైర్ దొంగల ముఠా అరెస్ట్

## వివరాలను వెల్లడించిన ఏసిపి కృష్ణ



*సుల్తానాబాద్, అక్టోబర్ 3, ప్రజా జ్యోతి*

దొంగ తనాలని వృత్తిగా ఎంచుకొని లక్షల రూపాయల విలువగల కాపర్ వైర్ చోరీలకు పాల్పడుతూ వచ్చిన డబ్బుతో జలసాలు చేస్తూ జీవనం సాగిస్తున్న దొంగల ముఠాను సుల్తానాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గురువారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ మాట్లాడుతూ, గత కొన్ని నెలలుగా పెద్దపల్లి మంచిర్యాల భూపాల్ పల్లి జిల్లాలలో ట్రాన్స్ఫార్మర్ లో ఉన్న కాపర్ వైరు చోరీలకు పాల్పడే మూటగా ఏర్పడి మండల కేంద్రంలోని శాస్త్రినగర్ లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ రిపేర్ షాప్ ను గమనించిన నిందితులు సెప్టెంబర్ 23 తేదీన అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో తాళాలు వేసి ఉన్న ట్రాన్స్ఫార్మర్ రిపేర్ షాప్ ను గమనించి వెనుక వైపు కిటికీ రాడ్లను యాక్సిడ్ బ్లేడ్ తో కట్ చేసి లోపలికి ప్రవేశించి లోపల ఉన్న 300 కేజీల కాపర్ వైర్లును సంచులలో నింపుకొని ఆటోలో పారిపోయారని పేర్కొన్నారు. షాపు యజమాని గాయం నరేందర్ రెడ్డి, ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై శ్రావణ్ కుమార్ బృందం దొంగల కోసం సిసి కెమెరాల ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టారు దొంగలించిన సొత్తును ఆటోలో బెల్లంపల్లికి తీసుకువెళ్లగా పసుపులేటి శ్రీనివాస్, షాపు వద్ద 250 కేజీల కాపర్ అమ్మడంతో లక్ష రూపాయలు రాగా వాటిని నిందితులు పంచుకున్నారని మరో 50 కేజీల కాపర్లు హైదరాబాద్ కు చెందిన రాము, అనే వ్యక్తికి విక్రయించేందుకు నిందితులు వెళ్లారని తెలిపారు. నిందితులు అందరూ మంచిర్యాల జిల్లా మందమరి కి చెందిన వారుగా పేర్కొన్నారు. నిందితులు ఏ వన్ గుర్రాల చిన్న భూమయ్య, మందమరి యాపిల్ ఏరియా కు చెందిన వ్యక్తి పరారీలో ఉన్నారని పేర్కొన్నారు, అలాగే రాము, సైతం అందుబాటులో లేదని వివరించారు నిందితులలో ఏ టు పిట్టల సురేందర్, పై గతంలో (9) కేసులు ఉండగా a3 సిలివేరు శంకరయ్య, పై (7) కేసులు మందమరి కాటారం మంథని పోలీస్ స్టేషన్ లో నమోదయి ఉన్నాయని పేర్కొన్నారు. జైలుకు వెళ్లి రావడం తిరిగి నేరాలకు పాల్పడడం వీరి ప్రవృత్తి అని పేర్కొన్నారు. నిందితులు ఎటు పిట్టల సురేందర్, (23) సంవత్సరాలు a3 సిలివేరి శంకరయ్య, (28 ) సంవత్సరాలు ఏ ఫోర్ గోశిక కార్తీక్, ( 23) సంవత్సరాలు ఏ5 కడమండ శ్రీకాంత్, (27) సంవత్సరాలు పసుపులేటి శ్రీనివాస్, (50) సంవత్సరాలుగా తెలిపారు. నిందితులను గురువారం సుల్తానాబాద్ కు తిరిగి పాల్పడేందుకు రాగా స్థానిక బస్టాండ్ సమీపాన అదుపులోకి తీసుకొని చోరీకి పాల్పడిన కాపర్ వైరు 2లక్షల నలభై వేల రూపాయల విలువ గల వైరు ద్విచక్ర వాహనం అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు పేర్కొన్నారు.. నిందితులను పట్టుకునేందుకు చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై సిహెచ్ .శ్రావణ్ కుమార్, ఏఎస్ఐ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, కానిస్టేబుల్ డి.రమేష్, జి రమేష్, జి రాజ్ కుమార్, ఎండి ఇమ్రాజ్, లకు రివార్డులను అందించి అభినందించారు. ఈ సమావేశంలో సీఐ సుబ్బారెడ్డి తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ తీరుపై

# జిల్లా అధికారుల ఆకస్మిక తనిఖీ

**– ప్రజాజ్యోతి కథనానికి స్పందన**

**–గాడి తప్పుతున్న అంగన్వాడి నిర్వహణ అనే కథనానికి స్పందన**

*మల్లాపూర్, అక్టోబర్ 3, ప్రజా జ్యోతి*

ప్రజా జ్యోతి కథనానికి అపూర్వ స్పందన లభించింది. గాడి తప్పుతున్న అంగన్వాడీ నిర్వహణ అనే శీర్షికనా ప్రజా జ్యోతి పత్రికలో ప్రచురితం కాగా మండలంలో జిల్లా అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని గుండంపల్లి, సాతారం అంగన్వాడి కేంద్రాలని డిడబ్ల్యూఓ నరేష్, సిడిపిఓ మనమ్మ పాత ధామ్ రాజ్ పల్లి, వాల్గొండ అంగన్వాడీ కేంద్రంలను ఆకస్మికంగా తనిఖీ చేసి నాలుగు సెంటర్లకి మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందించడంలో టీచర్లు నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.


ప్రజాజ్యోతి ఆదివారం 29 సెప్టెంబర్ 2024

గాడి తప్పుతున్న అంగన్వాడీ నిర్వహణ






# బీహార్ వలస కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలి

**దళిత లేబర్ అసోసియేషన్, అధ్యక్షులు బొంకూరి కైలాసం అంబాల నరేష్ డిమాండ్**

*సుల్తానాబాద్ , అక్టోబర్ 3, ప్రజా జ్యోతి*



సుల్తానాబాద్ పట్టణంలోని రైల్వే గేటు వద్ద రాణి అండ్ కో గోదాంలో ఇటీవల కాలంలో బీహార్ కు చెందిన వలస కార్మికుడి మృతి చాలా విచారకరమని దళిత లేబర్ కార్మిక సంఘం అధ్యక్షులు బొంకురి కైలాసం ప్రధాన కార్యదర్శి అంబాల నరేష్ అన్నారు. గురువారం రాణి అండ్ కో గోదాంలో వారు మాట్లాడుతూ పొట్ట కోటి కోసం బీహార్ నుండి ఇక్కడికి వచ్చి వెట్టిచాకిరి చేస్తున్న బీహార్ వలస కార్మికుడు మృతి చెందిన వారి కుటుంబానికి ఇంతవరకు న్యాయం చేయకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇటీవల కాలంలో వలస కార్మికులు మరణిస్తే వారి శవం కూడా వారి సొంత రాష్ట్రానికి తీసుకుపోయి అంత్యక్రియలు చేసే పరిస్థితులు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. గోదాములలో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కరువైందని వారికి ఇన్సూరెన్స్ కానీ వారి కుటుంబానికి భద్రత కానీ లేని పరిస్థితి ఉందని 24 గంటలు వెట్టిచాకిరి చేయించడమే యాజమాన్యానికి తెలుసని వారి సాధకబాధకాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. బీహార్ వలస కార్మికుడు రాణి అండ్ కో గోదాంలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి కనీసం నష్టపరిహారం కూడా చెల్లించకపోవడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. పనికి తగ్గ సమాన వేతనం ఇవ్వకపోగా వారితో వెట్టిచాకిరి చేపిస్తూ యాజమాన్యం లక్షలాది రూపాయలను ఆర్జిస్తున్నారని ఆరోపించారు. మృతుని కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత రాణి అండ్ కో గోదాం యాజమాన్యానిదేనని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రమాదవశాత్తు గోదాంలో లారీపై కింద పడి మరణించిన బీహార్ వలస కార్మికుని కుటుంబాన్ని ఆదుకొని వారి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని బొంకూరి కైలాసం అంబాల నరేష్ హెచ్చరించారు కార్మికుని మృతిపై విచారణ జరిపించి వారి కుటుంబాన్ని ఇప్పటికైనా ఆదుకోవాలని వారు కోరారు.

# డప్పు కళాకరులకు డప్పుల పంపిణీ...

**భవిష్యత్తులో మరిన్ని సేవ కార్యక్రమాలతో ముందుకు సాగుతా....**

**కాంగ్రెస్ పార్టీ నిమ్మపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పెంతల శ్రీనివాస్...**



*కోనరావు పేట, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి*

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లి, గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెంతల శ్రీనివాస్, డప్పు కళాకారులకు 24 డప్పులనుకొనుగోలు చేసి పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆశీర్వాదంతో గ్రామంలో సేవా కార్యక్రమాలు చేయాలనే ఉద్దేశంతో డప్పు కళాకారులకు డప్పులను పంపిణీ చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి ముందుకు వెళ్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పలాలు అందేలాగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చేపూరి గంగాధర్, గొట్టే రుక్మిణి, దేవరకొండ నరసింహాచారి, పల్లె రవీందర్ రెడ్డి, బందెల సదానందం, అజీమ్ పాషా, బానోత్ నరేష్ నాయక్, అవధూత శ్రీధర్, కర్ల రాజేశం, మల్యాల మనోజ్, జాన్సన్, ప్రభాకర్, పూజం రాజాం, భూపతి రెడ్డి, డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# శాలివాహన సంఘం ఆధ్వర్యంలో బియ్యం వితరణ



*కోనరావు పేట, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి*

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన వంగపెల్లి బక్కయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించాడు. మండల శాలివాహన సంక్షేమ సంఘం సహకారంతో 50 కిలోల బియ్యం ను గురువారం అట్టి నిరుపేద కుటుంబానికి శాలివాహన సంఘం నాయకులు అందజేశారు. మండల అధ్యక్షులు వంగపల్లి పర్శా రాములు, యూత్ అధ్యక్షుడు వంగపల్లి రాము, వంగపల్లి శ్రీనివాస్, ఇద్దగిరి రవి, వంగపల్లి దేవరాజ్, రాములు, కనకయ్య, బాల్లయ్య, రామచంద్రం వెంకటేశ తదితరులు కుల బాంధవులు పాల్గొన్నారు.

# జమ్మికుంట ఎస్సై ఆరోగ్యం ను సన్మానించిన డి ఎస్ పి నాయకులు



*జమ్మికుంట, అక్టోబర్ 3, ప్రజా జ్యోతి*

జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ లో ఇటీవల బదిలీపై వచ్చి బాధ్యతలు తీసుకున్న ఎస్సై ఆరోగ్యం ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైదాపూర్ పోలీస్ స్టేషన్ నుండి జమ్మికుంటకు బదిలీపై వచ్చిన ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర రీజనల్ ఇంచార్జ్ చిలువేరు శ్రీకాంత్ జమ్మికుంట మండల కమిటీ సభ్యులు రవితేజ, నాయకులు సందీప్, రవికుమార్, రాకేష్, సదానందం, రవికిరణ్, శివాజీ, వినోద్ తదితరులు పాల్గొన్నారు..

## వాణిజ్య పన్నుల శాఖలో పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలి

### రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్

### మంత్రి శ్రీధర్ బాబుకు నాన్ గెజిటెడ్ ఉద్యోగుల వినతి

### సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు



*జమ్మికుంట, అక్టోబర్ 3, ప్రజా జ్యోతి*

హైదరాబాద్ మినిస్టర్స్ క్వార్టర్స్ లో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఐటి శాఖ, ఇండస్ట్రీస్ శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు కు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో వాణిజ్య పనుల శాఖలో ప్రమోషన్ బదిలీలు వెంటనే చేపట్టాలనివినతి పత్రం అందజేశారు..ఈ సందర్భంగా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్రఅధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ గత 7 సంవత్సరాల నుండి వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏ సి టి ఓ లకు గజిటెడ్ హోదా కల్పించాలని మంత్రి శ్రీధర్ బాబును కోరినట్లు తెలిపారు..గత రెండు పిఆర్సీలు ఫైనాన్స్ క్లియరెన్స్ తెలంగాణ రాష్ట్రప్రభుత్వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్ 2 ఉద్యోగుల క్రింద ప్రమోషన్ ఇవ్వాలని, ఏ సి టి ఓ లకు గేజిటెడ్ హోదా ఇవ్వాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లేఖ ఇవ్వటం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జేఏడీ సర్వీసెస్ క్లియరెన్స్ ఇవ్వడం జరిగిందని మంత్రి శ్రీధర్ బాబు చొరవ తీసుకొని వెంటనే ఏ సి టి ఓ లకు గెజిటెడ్ హోదా వచ్చినట్లు ప్రయత్నించాలని మొహమ్మద్ ముజాహిద్ విజ్ఞప్తి చేశారు..స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మీయొక్క సమస్యను పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తానని టి సి టి ఎన్జీవో సంఘం నాయకులకు హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు సంఘ నాయకులు జి ప్రభాకర్, పి ప్రవీణ్ కుమార్, జి శ్రీనివాస్, ఎం ఎం శర్మ, బి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో ఎమ్మెల్సీ అభ్యర్థి డా వి.నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

### ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వండి – పట్టభద్రుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా..



*కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి*

రానున్న కరీంనగర్ అదిలాబాద్ నిజాంబాద్ మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో తనకు అవకాశం ఇవ్వాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి కోరారు... గురువారం కరీంనగర్ పట్టణంలో పలు ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలతో పాటు విద్యుత్ భవన్ లో పలువురు విద్యుత్ ఉద్యోగులను కలిసి తనకు మద్దతు తెలిపారని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళల కృషి చేస్తానని , పట్టభద్రులకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ఉద్యోగ విద్యారంగ సమస్యల పై పోరాడుతానని వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో పలువురు కరాస్పడేంట్లు ఉపాధ్యాయులు ఉద్యోగులు తదితరు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేసిన రామగుండం ఎమ్మెల్యే

*గోదావరిఖని, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి*

సింగరేణి ప్రభావిత గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సింగరేణి యాజమాన్యం శ్రీకారం చుట్టింది. సింగరేణి ఆర్ జీవన్ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ ఆర్జీవన్ జీఎం డి .లలిత్ కుమార్ తో కలిసి భూమి పూజ,శంకుస్థాపన చేశారు.సమీప గ్రామాల పరిసర ప్రాంతాల్లో రేమిడేషన్ ప్లాన్ అండ్ న్యాచురల్ కమ్యూనిటి రోసోర్స్ అగ్ మేనేషణ్ ప్లాన్ మేడిపల్లిలో కమ్యూనిటి హాల్ సిసి రోడ్డ్,మల్కపూర్ లో సిసి రోడ్డ్ , రామగుండం పాముల పేట లో సిసి రోడ్డు, లింగాపూర్ విలేజ్ లో సిసి రోడ్ పనులకు భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యేమాట్లాడుతూ సింగరేణి ప్రభావిత ప్రాంతాల పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం సింగరేణి ఆర్ జి1 అధ్వర్యంలో సుమారు రూ.4 కోట్ల తో మేడిపల్లి గ్రామంలో కమ్యూనిటి హాల్ భవన నిర్మాణం కోసం భుమీ పూజా కార్యక్రమం సిసి రోడ్డ్ పనులు,మల్కపూర్ గ్రామం లో సిసి రోడ్డ్ పనులు,రామగుండం,పాముల పేట,లింగాపూర్ విలేజ్ సిసి రోడ్ పనులను భూమి పూజా చేసినట్లు చెప్పారు.సింగరేణి ద్వారా సమీప గ్రామాలలో రోడ్లు, లైట్స్, బోర్స్, ఆర్.ఓ ప్లాంట్స్ తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు.త్వరలోసింగరేణి ద్వారా 500ఎండబ్ల్యూ సామర్థ్యం గల హైడ్రో పవర్ ప్లాంట్ అండ్ సోలార్ ప్లాంట్ ను మేడిపల్లి ఓపెన్ కాస్ట్ లో ఏర్పాటు చేయబోతున్నామని, తద్వారా మేడిపల్లి గ్రామానికి పూర్వ వైభవం రాబోతుందన్నారు.సింగరేణి ద్వారా రోడ్ల విస్తరణ కమర్షియల్ కాంప్లేక్స్ కుడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు.అభివృద్ధి కార్యక్రమాన్ని త్వరితగతినఅభినందనీయమన్నారు. అనంతరం ఆర్.జి 1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ గోదావరిఖని సమీప గ్రామాల భూములు కోల్పోయిన ప్రభావిత పరిసర గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రత్యేక నిధులతో ఖర్చుకు వెనుకాడకుండా పలు సంక్షేమ కార్యక్రమాలు, సింగరేణి ద్వారా సమీప గ్రామాలలో రోడ్లు, లైట్స్, బోర్స్, ఆర్.ఓ ప్లాంట్స్ తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాది అవకాశం కల్పించుట కోసం తిలక్ నగర్ డౌన్ లో సింగరేణి సంస్థ ద్వారా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేశామని, దీని ద్వారా ఎంతో మందికి నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ద్వారా స్వయం ఉపాధి కలుగుతుందన్నారు.ఉత్పత్తే కాకుండా సమీప గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని జిఎం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.జి 1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, ఎస్.ఓ.టు జిఎం రాంమోహన్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు,కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, క ృష ్ణవేణి, ముదాం శ్రీనివాస్,ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు,ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్,ఎస్.సి సివిల్ వర ప్రసాద్,సర్వే అధికారి ప్రభాకర్,ఫారెస్ట్ అధికారి కర్ణ,సీనియర్ పిఒ హనుమంత రావు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తే షాప్ యజమానులపై చర్యలు

### వాహనాల పార్కింగ్ సక్రమంగా ఉండాలి

### షాప్ యజమానులకు కౌన్సెలింగ్

### జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి



*జమ్మికుంట, అక్టోబర్ 3, ప్రజా జ్యోతి*

జమ్మికుంట పట్టణంలోని వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా బస్టాండ్ సమీపంలో ని ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రారంభం నుండి గాంధీ చౌరస్తా వరకు ఇరు వైపులా ఉన్నటువంటి షాపు యజమానులను పిలిచి జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి కౌన్సెలింగ్ నిర్వహించారు.. ఈ సందర్భంగా పట్టణ సీఐ వరగంటి రవి మాట్లాడుతూ తమ షాపులకు వచ్చే కస్టమర్ల వాహనాలను సక్రమంగా పార్కింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, షాపుల ముందు ఏ ఇతర ఫ్రూట్స్ షాపులు, ఇతర చిన్న షాపులకు అనుమతి ఇవ్వకూడదని అలా ఎవరైనా సూచనలు ఉల్లంగిస్తే చట్టరీత్యా నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని సూచించారు..

## ప్రారంభమైన దేవీ నవరాత్రి ఉత్సవాలు

### 16 సంవత్సరాలుగా అమ్మవారి సేవలో అమ్మవారి దీక్ష లో యువశక్తి యూత్



*జమ్మికుంట, అక్టోబర్ 3, ప్రజా జ్యోతి*

జమ్మికుంట పట్టణంలో దేవి నవరాత్రి ఉత్సవాలు గురువారం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి.పట్టణంలో వివిధ ప్రాంతాల్లో అమ్మవారిని భక్తులు ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని శివాలయం బొమ్మల గుడి వద్ద యువశక్తి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం వద్ద యూత్ సభ్యులు ఘనంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ, యువత భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని భక్తి పెంపొందించుకుంటే మనసు ప్రశాంతంగా ఉంటుందని అమ్మవారి ఆశీస్సులతో గత 16 సంవత్సరాలుగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. దాతల సహకారంతో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రతిరోజు ప్రత్యేక పూజలు చేస్తూ నియమ నిబంధనలతో యూత్ సభ్యులందరూ కూడా అమ్మవారి దీక్ష తీసుకొని నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని వారు తెలిపారు. వచ్చే ఆదివారం అమ్మవారి సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ సభ్యులు పలువురు భక్తులు పాల్గొన్నారు...

## రైతులను మోసం చేస్తుంటే చూస్తూ ఊరుకోం

### బిజెపి మండల అధ్యక్షులు రావు హనుమంతరావు



*ఎండపల్లి, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి*

రైతులకిచ్చిన హామీలు నెరవేర్చేదాకా వెంటాడతాం రైతన్న ఓట్లతో అధికారంలోకి వచ్చి రైతులనే దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ధ్వజంమెత్తిన బిజెపి మండల అధ్యక్షులు రావు హన్మంతరావు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు రావు హనుమంతరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతాంగానికి ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసే దాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడతామని అన్నారు ముఖ్యంగా రూ.2లక్షల రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేసేవరకూ వదలిపెట్టబోమని హెచ్చరించారు.కేసీఆర్ పాలనలో చేసినట్లు రైతులను మోసం చేస్తుంటే చూస్తూ ఊరుకోమని వెల్లడించారు . లక్షలాది మంది రైతాంగానికి అండగా ఉంటామని ప్రకటించి రూ.2లక్షల రుణమాఫీకి ఆంక్షలెందుకు విధించారని నిలదీశారు .రైతుల ఓట్లతోనే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్..రైతులను దారుణంగా మోసం చేస్తోందని మండిపడ్డారు.ఇప్పటివరకు ధర్మపురి నియోజకవర్గంలో ఎంత మంది రైతులకు రుణమాఫీ చేశారో అధికారిక ప్రకటన విడుదల చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ ను డిమాండ్ చేశారు. ధర్మపురి ప్రాంత రైతులు ఓటు వేసి గెలిపించుకున్నందుకు కనీసం ధర్మపురి నియోజకవర్గ రైతన్నలకైనా రూ.2లక్షల రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని, రూ.15వేల రైతు భరోసా వెంటనే అందించాలని, రైతు కూలీల ఖాతాల్లో రూ. 12 వేలు జమచేయాలని లక్ష్మణ్ కుమార్ ను డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరగని ఎడల బిజెపి పార్టీ రైతుల పక్షాన ప్రతి గ్రామ గ్రామాన నిరసనలు చేస్తామని అవసరమనుకుంటే ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ను గ్రామాల్లోకి వస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు.